తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
26 జూన్ 2024
పేజీలు : 08
Follow :

# రైతు వేదికలపై నిర్లక్ష్యం

- జాడలేని మండల అధికారులు

*భీమదేవరపల్లి, జూన్ 25(జనం సాక్షి) : రైతు వేదికలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి రైతు వేదికల వైపు తొంగి చూసే నథుడే కరువయ్యరు.దీంతో ఒక్కొక్కటిగా వాటిపై సమస్యలు ముసురుకుంటున్నా యి. రైతులను సంఘటితం చేసి వారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి వ్యవసాయంలో వచ్చే విప్లవాత్మక మార్పుల పై అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం క్లస్టర్ల వారీగా రైతు వేదికలను నిర్మించింది.రైతులకు సంబంధిత అధికారులు గానీ అటువైపు అధికారులు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ ఘటన భీమదేరుపల్లి మండలంలోని ముల్కనూర్, వంగర, కొత్తపెల్లి,గట్ల నర్సింగాపూర్, కొత్తకొండ, వివిధ గ్రామాలలో రైతు వేదికలకు తాళాలు దర్శనమిస్తున్నాయి.*




ప్రతి వారంలో రైతులతో సమావేశం నిర్వహించి శాస్త్రవేత్తల సలహాలు సాగు పద్ధతులు మెలుకువలు పలు పంటలు తెగుళ్లు బారిన పడకుండా చర్యలు తీసుకోవడం పై వివరించాలి రైతులకు ప్రభుత్వం అందించే పథకాలు గురించి వ్యవసాయ అధికారులు వివరించాలి సమావేశాలు జరిగినప్పుడు వీటి గురించి వివరించేవారు లేరు. కానీ ప్రస్తుతానికి రైతుల ఎక్కడ దొరుకుతాయి అక్కడ ప్లెక్సీలు బ్యానర్లు కట్టి సమావేశాలు నిర్వహిస్తూ అధికారులు కాలం వేల్లదీస్తున్నారు.రైతులను చైతన్య పరచడంలో భాగంగా లక్షలాది నిధులను వెచ్చించి గ్రామాలలో నిర్మించిన రైతు వేదిక లు అధికారుల నిర్లక్ష్యంతో నిర్వీర్యం అయిపోతున్నాయి. ప్రతినిత్యం గ్రామాలలోని రైతులకు వ్యవసాయ సాగుబడి పై సలహాలు సూచనలు,ఇవ్వడంతో పాటు విత్తనాలు,ఎరువులు సకాలంలో రైతులకు అందితడంలో వ్యవసాయ అధికారులు ముఖ్య భూమిక పోషించాలి కానీ అధికారులు అందుబాటులో లేకపోవడంతో రైతు వేదిక భవనాలుకు.ఎప్పుడు తాళం వేసి ఉంటున్నాయి. దీంతో రైతులు రైతు వేదికల వద్దకు వచ్చి వెలు తిరుగుతున్నారు ఇప్పటికీ రైతులకు భూసార పరీక్షలు అంటే ఏమిటో తెలియని సందర్భాలు ఉన్నాయి. వర్ష భావన పరిస్థితులను బట్టి రైతులు విత్తనాల కోసం ఎదురుచూస్తూ చివరకు దళాదారులను ఆశ్రయిస్తున్నారు వారు ఇచ్చే నకిలీ విత్తనాలతో పంట దిగుబడి రాక అది ఏడాది రైతులు నష్టపోతున్నారు గ్రామాల్లో తిరగాల్సిన సహాయక వ్యవసాయ అధికారులు లేకపోవడంతో అప్పుడప్పుడు రైతులు మండల కేంద్రానికి వెళ్లిన అక్కడ కూడా వ్యవసాయ అధికారి కార్యాలయంలో సిబ్బంది లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పాలు వుతున్నారు. కొందరు రైతులు చాలా గ్రామీణ బ్యాంకును ఆశ్రమిస్తున్నారు రైతుల కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు హెచ్చించి రైతు వేదికలతో పూర్తి స్థాయి ప్రయోజనం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.రైతు వేదికలు ఏ గ్రామంలో ఉంటే అ గ్రామంలో అధికారులు,అందుబాటులో ఉండి సలహాలు, సూచనలు ఇవ్వాలి. ప్రతీ వ్యవసాయ సీజన్ లో వ్యవసాయ శాఖ అధికారులుతో పాటు వివిధ శాఖ అధికారులు పంటల మార్పిడితో పాటు ఆయా సీజన్ లో ఏం విత్తనాలు విత్తాలి,ఎరువులు ఏ మ్మోతాదులో వేయాలనే దానిపై అవగాహన కల్పిస్తే ప్రయోజనం ఉంటుంది.పలు పథకాలను ప్రవేశ పెట్టిన కింద స్థాయి అధికారులు నిర్లక్ష్యంతో అవి రైతుల వద్దకు చేరడం లేదు,వెంటనే జిల్లా స్థాయి. వ్యవసాయ అధికారులు స్పందించి రైతు వేదికలను రైతులకు అందుబాటులోకి తేవాలని రైతంగం ముక్తకంఠంతో కోరుతుంది.

## ఉయ్యాలే ఉరితాడై..

- మెడకు బిగుసుకొని తనువు చాలించిన బాలుడు



**చింతలమానేపల్లి, జూన్ 25 (జనంసాక్షి) :** ఉయ్యాలో జంపాలో అని ఆడుకునే ముక్కు పచ్చలారని పసిబాలునికి ఆ ఉయ్యాల తాడే బాలునికి ఉరి తాడుగా మారి అల్లారుముద్దుగా పెంచుతున టువంటి తల్లిదండ్రులకు పుత్ర శోకాని మిగిల్చిన ఘటన మండలంలోని దిందా గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది.ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం డగే నారాయణ శంతాబాయి ల కుమారుడు అంజన్న(12)సం" అనే బాలుడు ఇంటి వద్ద తాడుతో తయారుచేసిన ఉయ్యాల ఊగుతుండగా ప్రమాదవశాత్తు తాడు మెడకు బిగుసుకొనగా ఇంట్లో ఉన్న వాళ్ళ అక్క గమనించి ఒకేసారి కేకలు వేయ డంతో ఇంటి చుట్టూ పక్కల వారంతా అక్కడకు చేరు కొని బాలుని చుట్టూ ముడిన తాడు మెడకు బిగించిన ఉయ్యాల తాడు తీసి చెనుపనులకు వెళ్లిన వాళ్ళ అమ్మ నాన్న కు సమాచారం అందించగా తల్లిదం డ్రులు హటాత్తుగా బాలుని ఆసుపత్రికి తరలించగా మార్గం మధ్యలోనే బాలుడు మృతి చెందిననట్లు, తల్లితండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

# అవినీతిని సహించేది లేదు.. అభివృద్ధి ఆగేది లేదు..

- యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి..
- తొందరలో ఇండస్ట్రియల్ పార్క్ ను ప్రారంభిస్తాం..
- యువతకు స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం తీసుకొస్తాం..
- అన్ని వర్గాల సంక్షేమానికి కృషి..
- కోట్లాది రూపాయలతో అభివృద్ధి పరుగులు..
- పాలకుడిగా కాదు సేవకుడిగా పనిచేస్తాం..
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి) :** భూపాలపల్లి నియోజకవర్గంలో అవినీతికి పాల్పడితే ఎంతటివారినైనా సహించేది లేదు.. అభివృద్ధిలో రాజీ పడేది లేదు.. నిరంతరం అంచెలంచెలుగా నిధులు మంజూరుకు కృషి చేసి అన్ని రంగాలను అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఒక వంద ఎకరాల స్థలం కేటాయించి, తొందరలోనే ఐటీ మంత్రి శ్రీధర్ బాబు చేతులమీదుగా నూతనంగా ఇండస్ట్రీయల్ పార్క్ ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాం.. దానిలో యువతకు స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం ఏర్పాటు చేయించి, యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. పాలకుడిగా కాదు సేవకుడిగా పనిచేసి కోట్లాది రూపాయల నిధులతో భూపాలపల్లిని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వాఖ్యానించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ అకాల వర్షాలతో నియోజకవర్గంలో గండ్లు పడి తెగిన మొత్తం 124 చెరువులను మిగతా 2లో..

# మహిళ దారుణ హత్య

- బంగారు ఆభరణాల కోసమా.. మరేదైనా కారణమా..?
- భూపాలపల్లి జిల్లాకేంద్రంలో ఘటన..
- దర్యాప్తు చేస్తున్న పోలీసులు..
- మృతురాలు భర్తపై ఫిర్యాదు..



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూన్ 25 (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. జిల్లా కేంద్రంలోని ఫకీర్ గడ్డలో ఇస్లావత్ సుమతి(30)ని పట్టపగలు హత్య చేసి పరారయ్యాడు. మహిళ ఒంటిపై బంగారం కోసమా.. లేదా మరేదైనా కారణమా..? తెలియాల్సి ఉంది. సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. జిల్లాకేంద్రంలోని ఫక్కీర్ గడ్డకు చెందిన ఇస్లావత్ సుమతిని మంగళవారం మధ్యాహ్నం గుర్తుతెలియని దుండగుడు దారుణంగా హత్యచేశాడు. సుమతి మెడకు చున్ని చుట్టి ఉరివేసి హత్య చేసినట్లుగా తెలుస్తుంది. అయితే సుమతి మెడలో బంగారం ఏమి లేకపోవడంతో బంగారం కోసమే హత్య చేశాడా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మహిళ ఒంటిపై బంగారం కోసమే ఈ దుండగుడు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు స్థానికులు చెబుతున్నప్పటికీ పోలీసులు ఈ విషయాన్ని ధృవీకరించడం లేదు. మహిళలతో పాటు ఓ గొర్రె పిల్లను కూడా చంపి దుండగుడు పరారైనట్లు తెలుస్తుంది. ఈ విషయం తెలియడంతో కుటుంబసభ్యులు, బంధువులు చేరుకుని బోరున విలపించసాగారు. మృతురాలుకు భర్త, కూతురు, కుమారుడు ఉన్నారు. ఇదిలా ఉండగా సుమతి హత్యపై మృతురాలు తండ్రి, అన్సాన్ పల్లి నివాసి గుగులోతు రాజు తన కూతురు సుమతను తన అల్లుడు హతిరం హత్య చేసి ఉంటాడని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# రైతుల సంక్షేమే ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్
- రాముని చెరువు కాలువను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**దోర్నకల్,జూన్ 24 (జనంసాక్షి) :** రైతుల సంక్షేమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం దోర్నకల్ మండలం చిలుకోడు గ్రామ శివారు రాముని చెరువు తూము కాలువ చెరువు దగ్గర నుండి బంజారా గ్రామం వరకు సుమారు రెండున్నర కిలోమీటర్ ఉంటుందని, వాటి కింద సుమారు 150 ఎకరాల పొలాలు కాల్వ మరమ్మతులు వలన రెండు సంవత్సరాల నుండి పంటపండడం లేదు అని రైతుల సమస్యలను మండల కాంగ్రెస్ కమిటీకి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్, దోర్నకల్ మండల కాంగ్రెస్ కమిటీ సభ్యులు రైతు సమస్యను వెంటనే పరిష్కరించాలని ఏఈ ఎండి షబ్బీర్ అలీ,రైతులతో కలిసి పొలాలకి రావలసిన తూము కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా బత్తుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఆటంకాలు కలవకుండా ఆ కాలువ మరమ్మతులు పనులు గురించి ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ చరవాణిలో వివరించారు. త్వరలోనే రైతుల సమస్య పరిష్కరించే విధంగా సహకరిస్తానని, దానికి సంబంధించిన ఎస్టిమేషన్ ఏఈ ద్వారా సంబంధిత అధికారులకు పంపించాలని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆగస్టు 15 లోపు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణ మాఫీ చేయబోతున్నామని,రైతే రాజు అని ఎమ్మెల్యే రామచంద్రనాయక్ తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో దోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాశం శేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అంగోత్ వెంకన్న,బానోత్ కృష్ణ, రైతులు నూకల లక్ష్మీ నరసయ్య, భరతపురి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మీ వెన్నంటే నేనుంటా..

- భూక్యా తులస్య నాయక్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన భూక్య కాశీరాం నాయక్



**దోర్నకల్,జూన్ 24 (జనంసాక్షి) :** మీ ఎన్నంటూ నేనుంటానంటూ దోర్నకల్ మండలం హున్యతండా గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన భూక్య తులస్య నాయక్ కుటుంబాన్ని శివకాశి సేవ యువ సైన్యం వ్యవస్థాపకులు, దోర్నకల్ కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య కాశిరాం నాయక్ పరామర్శించారు. ఆర్థిక సాయం అందజేశారు. హున్యతండా గ్రామ పరిధిలోని నాలుగు తండాలలో మూడు సంవత్సరాల నుండి ఎవరైనా చనిపోయిన వారికి తోడుగా నేనుంటానంటూ భరోసానిచ్చే యువ నాయకుడు కాశీరాం నాయక్. ప్రజా క్షేమమే తమ లక్ష్యమని, ప్రజా క్షేత్రంలో సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని భూక్య కాశీరాం నాయక్ అన్నారు ఈ కార్యక్రమంలో భూక్యా నరేష్,బర్మావత్ రవి,భూక్యా సోమ్లా, భూక్యా వీరన్న, భూక్యా చందా, గుగులోత్ శంకర్, భూక్యా అశోక్, గుగులోత్ రాజు,లింగ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతంతో కారోబార్‌కు తీవ్రగాయాలు



**నిర్మల్ బ్యూరో, జూన్25 (జనంసాక్షి) :** లక్ష్మణ్ చందా మండలం లోని చింతల చందా గ్రామ పంచాయతీ లో కారోబార్ గా విధులు నిర్వహిస్తున్న వంశీకృష్ణ విద్యుత్ షాక్ కు గురై తీవ్రగాయాలు అయ్యాయి.వివరాల్లోకి వెళ్తే వంశీకృష్ణ ప్రతిరోజూ లాగే ఉదయం వీడిలైట్లు బటన్ వేయడానికి వెళ్లగా ఈసంఘటన జరిగింది.విద్యుత్ షాక్ తో ఛాతీ భాగంలో తీవ్రగాయాలు కావడంతో వెంటనే జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

# సామాన్యుడికి న్యాయం జరిగేలా చూడాలి

- జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** జిల్లా పరిధిలో సామాన్యుడిని దృష్టిలో పెట్టుకొని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వ్యవస్థ ఉండాలని, ప్రజలకు మార్గదర్శకంగా ఉండాల్సిన పోలీసులు, అనైతిక చర్యలకు పాల్పడితే, క్రమశిక్షణ చర్యలతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. జిల్లాకేంద్రంలోని పోలీసు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పి పాల్గొని మాట్లాడారు. జిల్లా పోలీసు అధికారులు శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని, నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పోలీసుస్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల్లో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌ను పెంపొందించి, కేసుల దర్యాప్తును పూర్తి చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ, తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసుల్లో విచారణను త్వరగా పూర్తిచేసి చార్జీషీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతీ కేసుకు సంబంధించి ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, లక్ష్యం నిర్దేశించుకుని విధులు నిర్వహించాలన్నారు. చోరీ కేసుల్లో అన్ని కోణాల్లో విచారణ చేసి చోరీలకు పాల్పడిన వారిని గుర్తించి సొత్తును రాబట్టాలన్నారు. ప్రతీ రోజు వాహనాల తనిఖీలు నిర్వహించాలని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని, జిల్లా పరిధిలో గంజాయి రవాణా దారులు, వినియోగదారులపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, చెడు పనులను ఎవరు ప్రోత్సహించిన ఉపేక్షించేదిలేదని ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి, కాటారం, సైబర్ క్రైమ్ డిఎస్పీ లు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, సుభాష్ బాబు, జిల్లా పరిధిలోని సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి

- బిటి రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కడెం, జూన్ 25(జనం సాక్షి) :** కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మండలంలోని నవాబ్ పేట్, చిట్యాల, సారంగాపూర్, ధర్మాజీపేట్ గ్రామాలలో బీటి రోడ్డు పనులకు భూమి పూజ చేశారు.అనంతరం కడెం ప్రాజెక్టును సందర్శించారు. పెండింగ్ పనులను తొందరగా పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కడెం ప్రాజెక్టు ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందజేస్తామన్నారు.గత ప్రభుత్వం కడెం ప్రాజెక్టును పట్టించుకోకపోవడం వల్లే ఈ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి తొమ్మిది కోట్ల 21 లక్షల నిధులను మంజూరు చేసి కడెం ప్రాజెక్టు కు పూర్తిస్థాయి మరమ్మతులు చేయించిందన్నారు.గ్రామాల అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పేదల సంక్షేమానికి పెద్దపీటా వేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# కళ్యణ లక్ష్మి చెక్కులను పంపిణీ



**బేల, జూన్ 25 (జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి హామీ మేరకు కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇవ్వాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గణేష్ గార్డెన్ లో కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అక్షిత సతీష్ పవర్, ఎంపీపీ వనిత గంబీర్ ఠాక్రే, తహసిల్దార్ సవైసింగ్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిని సహించేది లేదు.. అభివృద్ధి ఆగేది లేదు..

రూ.51 కోట్లతో మరమ్మతులు చేయించడం జరిగిందన్నారు. మోరంచ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, అనుమతులు రాగానే పనులను ప్రారంభిస్తామన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం వివిధ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.140 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. భూపాలపల్లి, పరకాల ప్రధాన రహదారిలో ఉన్న భాగిర్తిపేట ఆర్చి నుండి కొడవటంచ రోడ్డు వరకు రూ.35 కోట్లతో త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. శాయంపేట, మొగుళ్ళపల్లి మండలాలకు 2 అంబులెన్స్ లను మంజూరు చేయించడం జరిగిందని, అన్ని ప్రభుత్వ స్కూళ్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందని, ఆగష్టు 15లోపు నియోజకవర్గంలోని రైతులందరికీ రూ.2 లక్షల లోపు రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. సకాలంలో పంటలు వేసుకొని ప్రభుత్వానికి రైతులు సహకరించాలని కోరారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి రూ. 30 లక్షలు కేటాయించి, తొందరలోనే భవననిర్మాణానికి కృషి చేస్తానన్నారు. భూపాలపల్లి ఔటర్ రింగ్ రోడ్డు కేంద్ర మంత్రి గడ్కారికి మంత్రి కోమటిరెడ్డి తో ప్రతిపాదనలు పంపించాం.. త్వరలోనే ఆ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఉద్యోగాలిప్పిస్తామని డబ్బులు వసూలు చేసిన బ్రోకర్లు, వసూలు చేసిన డబ్బులను బాధితులకు నెల రోజుల్లో ఇవ్వాలని, లేకపోతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మొదటి దశలో ఇచ్చిన డబుల్ బెడ్ రూం ఇళ్లలో అనర్హుల పేర్లను తొలగించి, ఆ ఇళ్లను పేదలకు కేటాయిస్తామని, వారం రోజుల్లో మరో 430 డబుల్ బెడ్ రూం ఇళ్లను నిరుపేదలకు ఇస్తామన్నారు. పక్క జిల్లాలో ఐటి మినిస్టర్ శ్రీధర్ బాబు ఉన్నారు. త్వరలోనే 100 ఎకరాలు కేటాయించి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ ను ప్రారంభిస్తామని, యువతకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. జిల్లాకేంద్రంలో రూ.160 కోట్లతో మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు తొందరలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

# రైతుల అభ్యున్నతి కోసమే రైతు నేస్తం

● జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి, జూన్ 25(జనంసాక్షి) : రైతుల అభ్యున్నతి కోసం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నేరుగా రైతుల వద్దకు వెళ్లి పంట సాగులో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకొని పరిష్కరించాలనే ఆలోచనతోనే రైతు నేస్తానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఈ నేపధ్యంలోనే రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధాన కార్యక్రమాన్ని చేపట్టి రైతులకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై విస్తృత అవగాహన కల్పించుటకు పలు సూచనలు చేశారు. వర్ధన్నపేట కేంద్రంలోని రైతు వేదిక నుండి రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్ తో కలిసి హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు ఆవిష్కరణలు క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడం కొరకు ప్రతి మంగళవారం, శుక్రవారం విస్తరణాధికారులు, రైతులతో రైతు నేస్తం పేరిట రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాగు రంగానికి సాంకేతికతను అనుసంధానం చేస్తూ రైతు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్నట్లు, రైతులు వ్యవసాయ రంగంతో పాటు అనుబంధంగా చేపలు పాడి పశువుల పెంపకం వంటివి చేపట్టాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందేలా రైతులు నూతన అలవాట్లు, విధానాలను అలవాటు చేసుకోవాలని సూచించారు. పంటల బీమా ద్వారా రైతులకు మొక్క నాటిన నాటి నుండి కోత కోసుకునే వరకు మధ్య కాలంలో ఏదైనా విపత్తు జరిగితే పెట్టుబడి అందుతుందని అన్నారు. శాస్త్రవేత్తలతో రైతులు నేరుగా సలహాలు తీసుకుని కొత్త పొగడాలు పద్ధతులు తెలుసుకొని తక్కువ పెట్టుబడి, ఎక్కువ లాభం అర్జించే విధంగా ఉండాలని, ఎప్పటికప్పుడు రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకుని పంటలు పండించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతు భరోసాకు సంబంధించి రైతుల నుండి సూచనలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్,వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమం ఏర్పాటుకు ప్రతిపాదనలు అందజేయాలి

● జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): జిల్లాలో వృద్ధాశ్రమం ఏర్పాటుకు ప్రతిపాదనలు అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి మహిళా, శిశు సంక్షేమ, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ అంగన్వాడీ సెంటర్ల బలోపేతం, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్ జండర్ల నమోదు తదితర అంశాలపై మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం కోసం జిల్లాలో వృద్ధాశ్రమం ఏర్పాటుకు ప్రతిపాదనలు అందచేయాలని సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. వృద్ధాశ్రమాలు అందుబాటులో లేని జిల్లాలలో వృద్ధాశ్రమ భవన నిర్మాణానికి భూమిని గుర్తించాలని ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రతిపాదనలు అందచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మహిళా శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ రికార్డులను పరిశీలన



కొడకండ్ల, జూన్ 25 (జనం సాక్షి) : జనగామ జిల్లా కొడకండ్ల మండలం కేంద్రం లో మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఉపాధి హామీ పథకం ద్వారా చేస్తున్న పనుల రికార్డులను మంగళవారం డి ఆర్ డి ఓ మొగిలప్ప పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విజిట్ సెంట్రల్ టీమ్స్ వస్తున్నందున వర్క్ కేస్ ఫైల్స్ రికార్డ్స్ పరిశీలించమన్నారు. వారం రోజులలో వర్క్ ల వారిగా రికార్డు సెట్ చేయాలన్నారు ఈ జి ఎస్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ మేనేజర్ సునీల్,క్లస్టర్ టీ ఏ శ్రీనివాస్ ఎపిఓ కుమారస్వామి, టాస్, ఎఫ్ ఏ ఎస్ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ ఎరువులను ఉపయోగించాలి

● జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ బ్యూరో, జూన్ 25 (జనం సాక్షి) : సేంద్రియ ఎరువులను ఉపయోగించాలని , అధిక దిగుబడి రైతులు సాధించాలని జనగామ జిల్లా కలెక్టర్ కోరారు.జిల్లాలోని వడ్లకొండ గ్రామంలో రోహిణీ కార్తెలో నారు పోసి (ఎడగారు) రైతులు నాట్లు వేస్తున్న సందర్భంగా వరి నాట్లు వేస్తున్న రైతులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడి సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్ని ఎకరాల్లో పంటకు వరి నాట్లు వేస్తున్నారు, ప్రతి రోజూ ఎంత మంది నాట్లు వేస్తున్నారు, ఎంత కూలీ ఇస్తున్నారు, అని కలెక్టర్ రైతులను అడుగగా, 3 ఎకరాల్లో పంటకు వరి నాట్లు నాటుతున్నామని, రోజుకు పది మందితో కూలీ రూ. 300 చెల్లిస్తున్నారని రైతులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం స్థానిక (వడ్లకొండ) గ్రామంలోని మారబోయిన బుచ్చిరాములు రైతు పొలంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రైతులతో కలిసి వరి నాట్లు వేశారు. ఈ సందర్భంగా వారితో మమేకమై నాట్లు వేస్తూ, సేంద్రీయ ఎరువులను ఉపయోగించాలని, అలాగే సకాలంలో నాట్లు వేసి అధిక మంచి దిగుబడులు సాధించాలని కోరారు. అనంతరం స్థానిక (వడ్లకొండ) గ్రామంలోని ఆకుల భిక్షపతి రైతు పొలంలో వేసిన పచ్చిరొట్ట పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ పచ్చిరొట్ట పంటను వేయటం వల్ల భూసారం పెరుగుతుందని, భూమిలో సేంద్రీయ పదార్థం పెరగడం వలన నీరు నిలుపుకొనే సామర్థ్యం పెరుగుతుందని, అన్ని రకాల పోషకాలు భూమికి అందడం వలన అధిక దిగుబడులు రాబట్టవచ్చని రైతులకు సూచించారు. ఈ విత్తనాలపై ప్రభుత్వం రాయితీని అందిస్తోందని తెలిపారు. ఈ పరిశీలనలో ఆయన వెంట డీఏఓ వినోద్ కుమార్, ఏఈఓలు, ఏఓలు, తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ పనులు ప్రారంభమైన పంట రుణాలివ్వకపోవడం అన్యాయం

● ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్



వరంగల్ ప్రతినిధి, జూన్ 25 (జనం సాక్షి) : ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభమై రైతాంగం విత్తనాలు నాటుతున్న ఇంతవరకు ప్రభుత్వం పంట రుణాలు ప్రారంభించకపోవడం రైతు భరోసా ఇవ్వకపోవడం అన్యాయమని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. మంగళవారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించి రైతు సమస్యలతో కూడిన మెమోరాండాన్ని జిల్లా కలెక్టర్‌కు ఇచ్చారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఖరీఫ్ వ్యవసాయ పనులు ప్రారంభమై నెల కావస్తున్న ప్రభుత్వం సరైన సమగ్ర వ్యవసాయ ప్రణాళిక ప్రకటించకుండా కనీసం రైతులకు కావలసిన విత్తనాలు ఎరువులు పంట రుణాలు అందే విధంగా చర్యలు చేపట్టకపోవడం సరైనది కాదన్నారు. పంట రుణాలకు రెండు లక్షల రుణమాఫీకి ముడిపెట్టి బ్యాంకర్లు రైతులకు కొత్త రుణాలు సైతం ఇవ్వడం లేదన్నారు. మరోవైపు స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ (ఎస్ఎల్బీసీ) సమావేశం జరిపి రుణాలు ఇస్తున్నట్లు ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. ఎక్కడ కూడా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇచ్చిన దాఖలు లేవన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా డబ్బులను రైతుల అకౌంట్లో జమ చేసి పంట రుణాల ప్రక్రియను వేగంగా చేపట్టాలని కౌలు రైతులను గుర్తించి గుర్తింపు కార్డులు పంట రుణాలు రైతు భరోసా రైతు బీమా ఇతర ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులు పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబూరావు రాష్ట్ర నాయకుడు నాగెల్లి కొమురయ్య ఏఐసిటియు రాష్ట్ర నాయకుడు నర్ర ప్రతాప్ రైతు సంఘం జిల్లా కోశాధికారి సింగతి మల్లికార్జున్ జిల్లా ఉపాధ్యక్షుడు కేశెట్టి సదానందం జిల్లా నాయకులు బుడిమే సురేందర్ ఐతమ్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోమన్న ఆలయ అర్చకులకు పదోన్నతులు



పాలకుర్తి, జూన్ 25 ( జనంసాక్షి) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పనిచేస్తున్న అర్చకులకు పదోన్నతులు కల్పిస్తూ దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న ప్రధాన అర్చకుడిగా లక్ష్మన్న, ఉప ప్రధాన అర్చకుడిగా తెలంగాణ రాష్ట్ర అర్చక, ఉద్యోగ జేపీసీ కన్వీనర్ డివిఆర్ శర్మకు పదోన్నతుల పత్రాలను అందజేశారు. పదోన్నతులు పొందిన లక్ష్మన్న, డివిఆర్ శర్మను ఈవో, అర్చకులు, సిబ్బంది అభినందించారు. దాతల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేయడంలో డివిఆర్ శర్మ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.

## పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్‌వాడీ అభివృద్ధి

● రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ



ములుగు ప్రతినిధి, జూన్ 25(జనంసాక్షి) : పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్‌వాడీలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. మంగళవారం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అంగన్ వాడీ కేంద్రాల అభివృద్ధిపై రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనిన లతో కలిసి పాల్గొన్నారు. పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్ వాడీ సెంటర్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను, జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన చర్యలు, పిల్లలలో పోషక లోపం నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ, అంగన్ వాడీ సెంటర్లలో పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అంగన్ వాడీ పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని అన్నారు. గత 5 నుంచి 6 సంవత్సరాలుగా పిల్లల సంక్షేమం కోసం కృషిచేసిన ప్రముఖమైన స్వచ్ఛంద సంస్థల సహకారంతో అంగన్ వాడీ సెంటర్ల అభివృద్ధి కార్యాచరణ, పిల్లలకు నేర్పాల్సిన పాఠ్యాంశాలు, పిల్లల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల ప్రణాళిక రూపొందించామని అన్నారు.

# చిన్నకాలేశ్వరం పనులు త్వరగా పూర్తి చేయండి



**కాటారం జూన్ 26 జనం సాక్షి** చిన్న కాళేశ్వరం పంప్ హౌస్ మరమ్మత్తు పనులను పూర్తి చేయాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహాదేవపూర్ కాటారం మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు కాటారం మండలం గారేపల్లి వద్ద కాళేశ్వరం రెండో దశ ఎత్తిపోతల పథకం పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు చిన్నకాళేశ్వరం పంప్ హౌస్ ద్వారా మహాదేవపూర్ కాటారం మహా ముత్తారం పలిమెల మండలాల్లో దాదాపు 45 వేల ఎకరాలకు అదనంగా సాగునీరు అందించేందుకు అవకాశం ఉన్నట్లు చెప్పారు పంప్ హౌస్ రెండు నుండి 13 చెరువులకు నీటిని అందించ ఉన్నట్లు తెలిపారు ఈ సంవత్సరం పంటలకు సాగునీరు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు పనులు జరుగుతున్నాయని తెలిపారు చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా దాదాపు 63 గ్రామాల రైతులు పంట పొలాలకు అందుతుందని అన్నారు ప్రాజెక్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ అవసరమైన నిధుల కొరకు ప్రతిపాదనలు అందజేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు నీళ్లు వస్తే రైతులు సాగు చేయడానికి ధైర్యం వస్తుందని జాప్యానికి తావు లేకుండా నిరంతరాయంగా పనులు జరగాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఇరిగేషన్ ఈ ఈ లు యాదగిరి తిరుపతిరావు మహాదేవపూర్ డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ కాటారం తాసిల్దార్ నాగరాజు ఇరిగేషన్ ఏ ఈ విజయ్ కుమార్ మెగా ప్రాజెక్ట్ సీనియర్ మేనేజర్ పా ష పాల్గొన్నారు

# అభివృద్ధి విషయం లో వెనుకడుగు వేయం

## ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**పెంబి , జూన్ 25, జనంసాక్షి :** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి విషయం లో వెనుకడుగు వెయ్యదని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మండ లంలోని మందపల్లి నుండి రాజురా వరకు 6.5కిలోమీటర్ల బిటు రోడ్డు అలాగే రెండు బ్రిడ్జ్ లు 18 కోట్ల పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ పనులు గత ప్రభుత్వ పాలనలో మంజూరాయినట్టుగా కొందరు ప్రజలను మోసం చేస్తున్నారాని కానీ అటువంటి మాటలు ఎవ్వరు కూడా నమ్మవద్దన్నారు. మాటలు మాట్లాడే ముందు నిజ నిజాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. ఈ మారుమూల ప్రాంతం కొరకు అందరి సహకారం తో అభివృద్ధి దిశగా వెళదామని కోరారు. రాష్ట ప్రభుత్వం దశల వారిగా అన్ని సంక్షేమలు అమలు పరుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఆర్%&%బి ఇ ఇ, డి ఇ మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, ఎంపీడీఓ రమాకాంత్, నాయకులు పుప్పాల శంకర్, తులాల శంకర్, అశోక్ రావు, రమేష్, రాజన్న, స్వామి, శ్రీకాంత్, గోవింద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



**దంతాలపల్లి జూన్ 25(జనం సాక్షి)**ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడు జారిపడి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని బిరీశెట్టిగూడెం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గీత కార్మికుడు గండి వెంకన్న రోజు మాదిరిగానే వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కారు, ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి అతని చికిత్స నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు గాయపడిన వెంకన్నకు ప్రభుత్వం ఎక్స్గ్రేషియా అందించి ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు తండా చిన్న రాములు, తదితరులు కోరుతున్నారు.

# వ్యవసాయకూలీ లకు సమగ్ర వేతన చట్టం తేవాలి

**దంతాలపల్లి జూన్ 25(జనం సాక్షి)** భారతదేశవ్యాప్తంగా వ్యవసాయ రంగం మీద ఆధారపడ్డ కూలీలకు సమగ్ర వేతన చట్టం తేవాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. మంగళవారం దంతాలపల్లి ఎమ్మార్వో ఆఫీస్ లో ప్రతినిధి బృందంగా వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 14 కోట్ల మంది గా ఉన్న వ్యవసాయ కూలీలకు మెరుగైన వేతన చట్టం కావాలని ఎన్నో పోరాటాలు నిర్వహించిన అధికారంలో ఉన్న పార్టీలు అమలు చేయడం లేదని అన్నారు. వ్యవసాయ కూలీలకు 365 రోజులలో సగం రోజులు మాత్రమే గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి దొరుకుతుందని మిగతా సమయాలలో పట్టణాలకు వలస పోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ కార్మికులు వారి కుటుంబాలు ఉపాధి కరువై అర్ధం ఆకలి తో ఉండకుండా ప్రభుత్వాలు ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్టుగా ప్రతి వ్యవసాయ కార్మికుడి కుటుంబానికి 12,000 రూపాయల ప్రభుత్వ సహాయ పథకాన్ని ప్రారంభించాలని అన్నారు. అందుకు సంబంధించిన విధివిధానాలను ఖరారు చేసి వ్యవసాయ కూలీలను గుర్తించే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఆయన కోరారు. వ్యవసాయి కూలీలు పట్టణాలకు వలసలు పోకుండా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించిన వేతనాలు సరిగా అందక రకరకాల కొర్రెలతో ఆ పథకాన్ని రద్దు చేయడానికి మోడీ సర్కార్ కుట్రలు చేస్తుందని అన్నారు. 300 రోజుల పరిధినాలతో రోజుకు 600 కూలి గిట్టుబాటు అయ్యే విధంగా ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో సవరణలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో లిఅఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం తొర్రూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి సిగ్గం యాకయ్య తో పాటు లిఉప్పలయ్య నాగయ్య వెంకన్న లింగయ్య ప్రవీణ్ శ్రీను యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎంపీటీసీ



**చిట్యాల జూన్ 24 (జనంసాక్షి)** ఇటీవల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన రాహుల్ శర్మను సోమవారం చిట్యాల ఎంపీటీసీ కట్కూరి పద్మ, ఆమె భర్త తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్టర్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ ఆర్గనైజర్ సెక్రెటరీ, పద్మశాలి మండల అధ్యక్షులు కట్కూరి నరేందర్ కలిసి పుష్పగుచ్చం అందజేసే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# తూతూ మంత్రంగానే ఎరువుల షాపుల తనిఖీ

## ఇటు వస్తే తప్ప తనిఖీలు ఉండవు

### విత్తనాలు ఎరువులు వినియోగిస్తున్న రైతులకు అవగాహన శూన్యం

**దంతాలపల్లి జూన్ 25(జనం సాక్షి)**వానాకాలం పంట సమయం ప్రారంభమై రోజులు గడుస్తున్న రైతులకు మాత్రం ఎరువులు, విత్తనాలపై అవగాహన తూతూ మంత్రంగానే కొనసాగుతుంది. ఏ ఏ భుసారవంతమైన పొలాల్లో చెలకల్లో ఏ విత్తనాలు వేసుకోవాలో, కనీసం అవగాహన కల్పించాల్సిన అధికారులు కల్పించకుండా మండల కేంద్రాలకు వచ్చినప్పుడు తూతూ మంత్రంగానే షాపుల వద్దకు వెళ్లి ఫోటోలకు ఫోజులిస్తూ తనిఖీలు నిర్వహిస్తు దాటేస్తున్నరూ. ఇప్పటికైనా సంబంధిత పై అధికారులు కింది స్థాయి అధికారులు చేసే పని విధానాలపై పూర్తి విచారణ చేపట్టి రైతులకు మేలు కలిపే విధంగా అధికారులు పనిచేసే విధంగా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రానికి వచ్చిన వ్యవసాయ అధికారి తూతూ మంత్రంగానే ఎరువుల షాపులోకల్తీ విత్తనాల విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని ఏవో మంజు ఖాన్ అన్నారు. మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాప్ల పై మంగళవారం తనిఖీలు నిర్వహించి వారు మాట్లాడుతూ గుర్తింపు ఉన్న విత్తనాలనే అమ్మకాలు జరపాలని ఫెర్టిలైజర్ యజమానులకు సూచించడం జరిగింది.నకిలీ విత్తనాలు అమ్మకాలు జరిపితే వారి లైసెన్సులు రద్దు చేయడంతోపాటు పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించడం జరిగింది.



# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంది



**చిట్యాల 25 (జనంసాక్షి)** కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట నిలబె ట్టుకుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ 2లక్షల రూ పాయల రుణమాఫీ చేస్తానని మేనిఫెస్టోలో పెట్టిన నేప థ్యంలో, ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి మూడు రోజుల క్రితం మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి ఏకగ్రీవంగా రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని తీర్మానం చేశారు. ప్రభుత్వం అంటేనే రైతు పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు. ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి 2 లక్షల రుణమాఫీ చేయించడం ఇది చరిత్రలో మరిచిపోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తూ వారికి ఇబ్బందులు తలెత్తితే ఆదుకునే ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యమూలంగా ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై టీఆర్ఎస్ నేతలు తరచు విమర్శలు చేస్తూ ప్రజలకు దూరమవుతున్నారని, ఇక ఆ పార్టీ దుకాణం బంద్ అవుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల కోసం పనిచేస్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేసి కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రజలు ఉన్నారని కొనియాడారు.

# విద్యుత్ ఘూతంతో దుక్కిటేద్దు మృతి

**చిట్యాల జూన్ 25 (జనంసాక్షి)** విద్యుత్ ఘూతంతో దుక్కుటేద్దు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి ( సి) గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన నద్దునూరి రాజ్ కుమార్ దుక్కిటేద్దు రోజువారిగా సమీపంలోని చేనులో మేత మేస్తుండగా 11 కెవి ట్రాన్సార్మర్ ఎర్త్ వైర్లు తగిలి ప్రమాదవశాత్తు అక్కడికక్కడే మరణించింది. ఎద్దు విలువ రూ 80000 ఉంటుందని, తాను నిరుపేద కుటుంబానికి చెందినతనని, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని రైతు కోరారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**నల్లబెల్లి జూన్ 25( జనం సాక్షి):** మండల కేంద్రానికి చెందిన వేముల వైకుంఠం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 19న ఎంజీఎం ఆసుపత్రిలో మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజు మృతితో ఆ కుటుంబం వీధిన పడింది. రాజుకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇంటికి పెద్ద దిక్కున కోల్పోవడంతో పూట గడవడం కష్టంగా మారింది. పత్రికల్లో వచ్చిన వార్తను చూసి చలించి దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామానికి చెందిన కుమార్ యాదవ్ (మటన్ షాపు నిర్వాహకుడు) ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయం కింద మంగళవారం అందజేశాడు. ఇద్దరు ఆడపిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోని మానవతా దృక్పథంతో దాతలు ముందుకు వచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మృతుని కుటుంబ సభ్యులు వేముల రామ్మూర్తి, వేముల రాజు, వేముల రాజశేఖర్, వేముల బిక్షపతి పాల్గొన్నారు.



# జూన్ 25 ప్రజాస్వామ్యానికి చీకటి రోజు : బండారి శాంతి కుమార్




**నిర్మల్ బ్యూరో, జూన్25,జనంసాక్షి,,** ఎమర్జెన్సీ చీకటిదినం కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలో బిజెపి జిల్లా అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి అధ్యక్షతన ముఖ్య అతిధిగా బిజెపి తెలంగాణ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ పాల్గొని ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాడిన వీరులను, ఉద్యమ కారులను సన్మానం చేశారు. 1977 మార్చి 21వరకు ఇందిరా గాంధీ రాజకీయ ప్రత్యర్థులను జైలుపాలు చేసి ప్రతికలను సెన్సార్ చేశారన్నారు. వాస్తవాలను చెప్పేందుకు ప్రయత్నించిన పత్రికలపై తీవ్ర నిర్బంధం విధించారని, ప్రశ్నించే మేధావులు, పాత్రికేయుల గొంతునొక్కారని, ఎన్నో సంస్థలను రద్దు చేశారని విమర్శించారు. భారత దేశ ప్రజాస్వామ్య చరిత్రలోనే 1975 జూన్ 25న ఒక 'చీకటి రోజు'గా నిలిచిపోయిందని. ఇదే రోజున నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ దేశంలో అంతర్గత అస్థిరతను, అశాంతిని కారణంగా చూపుతూ జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించి, భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను తుంగలో తొక్కారని. ఇదే రోజున ప్రధాన మంత్రి ఆదేశాల మేరకు హేమాహేమీ నాయకులైన అటల్ బిహారీ వాజ్‌పేయి, మొరార్జీ దేశాయ్, బిజూ పట్నాయక్, చంద్రశేఖర్ లాంటి మరెందరో ప్రముఖులతో సహా లక్ష మందికి పైగా ప్రజలను నిర్బంధించి జైళ్లలో పెట్టారని అన్నారు.ఆరోజులోనే కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యన్నీ ఖూనీ చేసిందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉమ్మడి అదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్న గారి భూమయ్య. సీనియర్ నాయకులు రావుల రామనాథ్ . సీనియర్ నాయకులు సత్యనారాయణ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు సామ రాజేశ్వర్ రెడ్డి మెడిసెమే రాజు. నిర్మల్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీ గాదె విలాస్. జిల్లా ఉపాధ్యక్షులు కమల్ నయన్.తలోడ్ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కొరిపెల్లి శ్రావణ్ రెడ్డి .ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్.పట్టణ అధ్యక్షుడు సాదం అరవింద్. మహిళా మోర్చ అద్యక్షులు రజినీ వైద్య, పలు మండలాల ఇన్చార్జిలు, అధ్యక్షులు, ఉద్యమకారులు, వివిధ మోర్చా నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# చిన్న కాళేశ్వరం పంప్ హౌస్ మరమ్మతు పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు



**మహదేవపూర్ జూన్ 25 జనంసాక్షి** చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పంప్ హౌస్ మరమ్మత ్తపనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహదేవ్ పూర్, కాటారం మండలాల లో సుడిగాలి పర్యటన నిర్వహించారు. మొదటగా కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శేష వస్త్రాలతో సన్మానించారు.అనంతరం గోదావరి, తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న వంతెనను పరిశీలించారు. బీరసాగర వద్ద జరుగుతున్న చిన్న కాళేశ్వరం పంప్ హౌస్ మరమ్మతు పనులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మూడు పంప్ హౌస్ లు ఏర్పాటు చేయాల్సి ఉండగా రెండు పూర్తి అయ్యాయని, ఒకటి వచ్చే నెలలో పూర్తి చేయాలని ఆదేశించారు. మరమ్మతు పనులతో పాటు ప్రత్యామ్నయంగా విద్యుత్ సరఫరా పురుద్ధరణ పనులు చేపట్టాలని సూచించారు.చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా ఎర్ర చెరువు, మందిరం చెరువు, కొత్త చెరువు పరిధిలోని దాదాపు 10 వేల అదనపు ఆయకట్టుకు సాగు నీరు అందించనున్నట్లు తెలిపారు. ఎర్ర చెరువు, మందిరం చెరువులను పరిశీలించి చెరువు అభివృద్ధి పనుల పురోగతిని తెలుసుకు న్నారు.కాటారం మండలం గారేపల్లి వద్ద కాళేశ్వరం రెండో దశ ఎత్తిపోతల పథకం పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. చిన్న కాళేశ్వరం పంప్ హౌస్ ద్వారా మహాదేవపూర్, కాటారం, మహా ముత్తారం, పలిమెల మండలాలలో దాదాపు 45 వేల్ ఎకరాలకు అదనంగా సాగునీరు అందించేందుకు అవకాశం ఉన్నట్లు చెప్పారు. గారెపల్లి పంప్ హౌస్ 2 నుండి 13 చెరువులకు నీటిని అందించనున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం పంటలకు సాగు నీరు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు పనులు జరుగుతున్నాయని తెలిపారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా దాదాపు 63 గ్రామాల రైతుల పంట పొలాలలకు సాగునీరు అందుతుందని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ, అవసరమైన నిధులు కొరకు ప్రతిపాదనలు అందచే యాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.నీళ్ల వస్తే రైతులు సాగు చేయడానికి ధైర్యం వస్తుందని జాప్యానికి తావు లేకుండా నిరంతరాయంగా పనులు జరగాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈ ఈలు యాదగిరి, తిరుపతిరావు, మహాదేవపూర్ డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ, కాటారం తహసీల్దార్ నాగరాజు, ఇరిగేషన్ ఏఈ విజయ్ కుమార్, మెగా ప్రాజెక్టు సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్ ఈస్ట్, జూన్ 25 (జనం సాక్షి)** పరకాల పురపాలక సంఘం పరిధిలోని పలుచోట్ల ఉన్న డ్రైనేజీ నిర్మాణం కోసం నాలాలను హన ౹మకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ఇతర అధికారులతో కలిసి మం గళవారం పరిశీలించారు.పరకాల నుండి హుజురాబాద్ రోడ్ లోని బండ్ల బాట వద్ద డ్రైనేజీ నిర్మాణానికి సంబంధించిన సర్వే పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, ఏసీపీ కిషోర్ కుమార్, పురపాలక సంఘం కమిషనర్ నర్సింగం, సర్వే, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గుంజేడు ముసలమ్మ ఆలయంలో వేలం పాట

**కొత్తగూడ జూన్ 25 (జనంసాక్షి):**మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గుంజేడు గ్రామంలో వెలిసిన శ్రీ ముసలమ్మ ఆలయంలో నిర్వహించే 2024-25 సంవత్సరమునకు షెడ్యూ ల్లో చూపిన ప్రకారముగా సీల్డ్ టెం డర్ కం బహిరంగ వేలము జులై 3 బుధవారము ఉదయం 11-00 గం.లకు శ్రీ ముసలమ్మ జాతర గుంజేడు దేవస్థాన నిర్వహణాధికారి, దేవాదాయ శాఖ అధికారి, పూజారులు, పాట దారుల సమక్షములో బహిరంగ వేలము నిర్వహించబడునని ఆలయ నిర్వహణ అధికారి బిక్షమా చారి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.కొబ్బరికాయలు,పూజసామాను,తలనీలాల సేకరణ హక్కు లైసెన్సు కొరకు వేలములో పాల్గొనదలచిన వారు జులై 1 ఉదయం 11 నుండి సాయంత్రం 4 వరకు దేవస్థానము వద్ద టెండర్ ఫారము కొరకు రూ.500 చెల్లించి రశీదు పొందాలని అన్నారు.జులై 3 (బుధవారము) ఉదయం 11-00 గం.ల నుండి మధ్యాహ్నాము 12-00 గం.ల వరకు దేవస్థానము వద్ద సీలు వేసిన బాక్స్ ద్వారా షెడ్యూల్స్ స్వీకరించబడును అని అన్నారు.తదుపరి వచ్చిన షెడ్యూల్స్ స్వీకరించ బడవని తెలియజేశారు.



# నాబార్డ్ సహకారంతో మహిళలు అభివృద్ధి



**పెద్దవంగర జూన్ 25(జనం సాక్షి )** మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నాబార్డ్ వారి సహకారంతో సొసైటీ ఫర్ లక్ష్యం సోషల్ ఆర్గనైజేషన్ నిర్వహించిన లైవ్ లిహుడ్ ఏంటర్ప్రైస్ డెవలప్మెంట్ ప్రోగ్రాం సర్టిఫికెట్ పంపిణీ కి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాల్గొని వారు మాట్లాడుతూ. మహిళలు సమాజంలో అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు సంక్షేమ పథకాలు మరియు మహిళలకు అన్ని రంగాల్లో అండగా ఉంటామని అన్నారు. చిరుధాన్యాల వల్ల పిల్లలకు మంచి పోషకాహారంలో అందుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాబార్డ్ సంస్థ బాద్యులు, సొసైటీ ఆర్గనైజింగ్ బాద్యులు, మండల పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు..

# నకిలీ హక్కు పత్రాలతో రైతుబంధు పట్టించుకోని అధికారులు



**ఏటూరునాగారం,జూన్ 25(జనంసాక్షి).**మండలంలోని కొం డాయి గ్రామపంచాయతీ పరిధిలోని దొడ్ల కొత్తూరు గ్రామానికి చెందిన దళితుల పోడు వ్యవసాయ భూములపై కొంతమంది కొండాయి గ్రామానికి చెందిన ఆదివాసీలు దొంగ హక్కుపత్రాలతో అక్రమంగా రైతుబంధు పొందుతున్నారని ఎన్నోసార్లు ఐటిడిఏ అధికారులకు విన్నపించినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని అధికారుల తీరుపై ఏజెన్సీ దళిత సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు పరికి శ్రీనివాస్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 1949 పూర్వం నుండి తాత, మునితాతలు దళిత కుటుంబాలు అటవీ గ్రామాలలో గిరిజనులతో మమేకమవుతూ జీవనం సాగిస్తున్నా మన్నారు. 1986లో గోదావరి వరదలు వచ్చి కొండాయి జంపన్న వాగు పొంగి గ్రామంలోని తమ దళితుల వ్యవసాయ భూముల్లో పూర్తిగా ఇసుక మేటలు వేసి జంపన్న వాగులో కలిసిపోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. 1996 సంవత్సరంలో దొడ్ల కొత్తూరు గ్రామానికి కట్టు బట్టలతో వచ్చి పోడు చేసుకుని సాగు చేస్తూ జీవన్ గడుపుతున్నామన్నారు. కొంతమంది ఆదివాసీలు దళితులు సాగు చేసుకుంటున్న భూములపై కన్నేసి అక్రమంగా ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తూ ఉన్న భూములపై, అడవి హక్కుల చట్టం 2006 ప్రకారం హక్కుపత్రాలు పొందినట్లు నకిలీ హక్కు పత్రాలు సృష్టించి. ఐటీడీఏ అధికారులకు ముడుపులు ముట్టజెప్పి, అక్రమంగా రైతుబంధు పొందుతూ, తమపై దౌర్జన్యానికి దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2006 నుండి 2022 వరకు ఎన్నోసార్లు పోటు భూములను సర్వే చేసిన అధికారులు ఇట్టి పోడు భూములు దళితులు పోడు చేసుకుని సాగు చేస్తున్నారని నిర్ధారించడం జరిగిందన్నారు. దొంగ పత్రాలు సృష్టించడానికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకొని. ఏజెన్సీ ప్రాంతంలో మూడు తరాలుగా తాత మునితాతల నుండి జీవనం గడుపుతు. పోడు భూములపై ఆధారపడి సాగు చేస్తున్న దళితులను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు గుర్తించి. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం తమ పోడు భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని కోరారు. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ' మహిళా శక్తి " పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి




**వరంగల్ ప్రతినిధి : జూన్ 25(జనంసాక్షి)**మహిళా శక్తి" పథకాన్ని జిల్లాలో సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులకు సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో సెర్ప్, స్త్రీనిధి సిబ్బందికి మహిళా శక్తి కార్యక్రమం అమలుపై జరిగిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సభ్యులకు మరింత చేయూత ఇచ్చేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నదని,ఈ పథకం కింద గ్రామ సమాఖ్యలోని సంఘాలకు కోటి రూపాయల వరకు వడ్డీ లేని రుణాలను అందజేయడంతో పాటు, ఎస్ హెచ్ జి మహిళలకు ఐదు లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుం దన్నారు..మహిళా శక్తి పథకంలో జిల్లాలో 2024- 25 సంవత్సరానికి 9 వేల 13 మంది మహిళా సంఘాల సభ్యులకు 93 కోట్ల 80 లక్షల రూపాయల విలువ గల కార్యాచరణ ప్రణాళికను చేపట్టడం జరుగుతుందని, మైక్రో ఎంటర్ప్రైజెస్, పర్మనెంట్ స్టిచింగ్ సెంటర్లు, పాడి గేదెల పెంపకం, మొబైల్ ఫిష్ అవుట్ లెట్, పాల డైరీల ప్రోత్సాహం, మీసేవ కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, వ్యవసాయ అనుబంధ పరికరాలు, ఈవెంట్ మేనేజ్మెంట్ లు తదితర 14 రకాల జీవనోపాదులు ఇందులో భాగమని తెలిపారు. మహిళల ఆర్థిక శక్తిని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా శక్తి పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా అమలు చేసి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని సూచించారు. చిరు వ్యాపారులను ప్రోత్సహించాలని వారికి అవగాహన కార్యక్రమాలు చేపట్టి అండగా నిలబడాలని తెలియజేస్తూ మహిళా శక్తి పథకానికి సంబంధించి లబ్ధిదారులను నిర్ణీత సమయంలోగా గుర్తించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్యాదేవి, అదనపు డిఆర్డీఓ రేణుక, జిల్లా పరిశ్రమల అధికారి నర్సింహా మూర్తి, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, ఈడీ ఎం రాజ్కుమార్, డైరీ, పశు సంవర్ధక శాఖ, డిపి ఎం, ఎస్బిఐ, ఫుడ్ సేఫ్టీ, రెడ్కో, కృషి విజ్ఞాన కేంద్ర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పిరేషనల్ బ్లాక్ మూడు నెలల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ



**ములుగు ప్రతినిధి,జూన్ 25(జనంసాక్షి).**అస్పిరేషనల్ బ్లాక్ కన్నాయిగూడెం మూడు నెలల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ అన్నారు.మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ అస్పిరేషనల్ బ్లాక్ కన్నాయిగూడెం మండల వైద్య అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని గ్రామపంచాయతీ కార్యదర్శులు శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, గ్రామాలలో మిషన్ భగీరథ సర్వే రేపటి వరకు పూర్తిచేయాలని,అంగన్వాడీ సూపర్ సూపర్వైజర్ లు, సీడీపీవో ల ఆధ్వర్యంలో గ్రామాల్లో పోషక ఆహారం, మాత శిశు సంరక్షణ పై విస్తృత అవగాహన కల్పిస్తూ వారికి పౌష్టిక ఆహారం అందించాలని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వారు సూచించిన గ్రామపంచాయతీ ప్రొఫైల్ ఫార్మాట్ ఖచ్చితమైన సమాచారంతో పూర్తిస్థాయిలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన వేగంగా పనులను పూర్తి చేయాలని ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ ప్రోగ్రాం ఆఫీసర్, కన్నాయి గూడెం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ అభినవ్, డాక్టర్ ఉషారాణి, హెల్త్ సూపర్వైజర్లు ఏఎన్ఎం ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు బీమా క్లెయిమ్



**వెంకటాపూర్(రామప్ప) జూన్ 26(జనం సాక్షి):-** ములుగు జిల్లా వెంక టాపూర్ మండ లంలోని బూర్గుపేట గ్రామానికి చెందిన బద్ది సారయ్య ఇటీవల అనారోగ్యంతో వ ంరణించగా వారికి శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్సు ద్వారా 2 లక్షల రూపాయల బీమా క్లెయిమ్ అందించడం జరిగింది.వారు గత సంవత్సరం పదిహేనువేల రూపాయలతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సులో పాలసీ చేశారు.బూర్గుపేట గ్రామ సర్పంచ్,గ్రామపెద్దల చేతుల మీదుగా ఈ క్లెయిమ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివిజనల్ మేనేజర్ వరప్రసాద్ మాట్లాడుతూ ఇన్సూరెన్సు చేయడం వల్ల అనుకోని ఆపద వచ్చినప్పుడు ఆర్థిక రక్షణ ఉంటుందని చెప్పారు.నర్సంపేట, ములుగు ఏరియా మేనేజర్ యాదండ్ల రాజు గారు మాట్లాడుతూ ప్రతి కుటుంబం కూడా పాలసీ చేయాలని అందువల్ల భవిష్యత్తులో పొదుపుతో పాటు బీమా రక్షణ ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,గ్రామపెద్దలు మరియు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు బ్రాంచ్ మేనేజర్ మనుగొండ ప్రశాంత్,డిఓ బి.వినోద్ ఏజెంట్స్ చిరంజీవి,రజనీకాంత్ మరియు రామారావు పాల్గొన్నారు.

# ప్రమాదపు అచ్చునచి దనపల్లి ఆర్ అండ్ బి రోడ్

**కాటారం,జూన్25 ప్రతినిధి:**కాటారం మండలంలోని గారెపల్లి ప్రభుత్వ దవాఖానా నుండి చిదినపల్లి వరకు వెళ్ళే ఆర్ అండ్ బి రహదారి దంతలపల్లి గ్రామ మూలమలుపు వద్ద గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాల వరదకు రోడ్ క్రింద భాగంలో గోయిలాగా ఏర్పడింది.పైన మాత్రం రోడ్ బాగానే ఉంది కానీ క్రింది బాగం కోతకు గురై గోయి ఏర్పడింది.వాహనాలలో రద్దీ ఉండే ఈ రోడ్డు వాహనాలు ఆపై నుండి వెళితే మాత్రం తప్పకుండా భారీ ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి.రోజు వాకింగ్ వచ్చేవారు గమనించి అటువైపు వాహనాలు వెళ్లకుండా మానవత్వంతో బండలు పెట్టారు.దయచేసి ఆర్ అండ్ బి అధికారులు,నాయకులు,దీనికి సంబంధించిన అధికారులు స్పందించి ఆ గుంతను పూడ్చి వేయగలరని లేకుంటే పెద్ద ఎత్తున ప్రమాదాలు జరగవచ్చని గ్రామ ప్రజలు,రైతులు, వాహనదారులు,పాదచారులు కోరుతున్నారు.

# ఘనంగా స్వామి వారికి అష్టదళ పాద పద్మారాధన సేవ



**స్టేషన్ ఘన్పూర్ , జూన్ 25 , (జనం సాక్షి) :**చిల్పూర్ వ ండల కేంద్ర మ ం లోని చిల్పూ ర్ గుట్ట శ్రీ బుగులు వెంకట ేశ్వర స్వామి దేవసా ్ధనంలో మంగళ వారము శ్రవణ నక్ష్ర తము సందర్భంగా శ్రీ స్వామివారి కళ్యాణము, హెూ మము, అష్టదళ పాద పద్మారాధన సేవ,బంగారు పద్మాలతో అత్యంతవైభవంగా నిర్వహిం చడం జరిగింది.స్వామివారికి ప్రత్యేక అలంకరణగా అరటి పండ్లతో అలంకరించినైనది, ఈ కార్యక్రమాన్ని తిలకించుటకు భక్తులు అధికసం ఖ్యలోపాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములు,అన్న ప్రసాదమును స్వీకరించి నారు.స్వామి అలంకరణకు అరటి పండ్లు,పూల దండ లు శ్రీపతి పల్లి వాస్తవ్యులు మాలోతు రాజు, స్రవంతి దంపతులు, అన్నదానము కార్యక్రమం వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ఝా ఐపీఎస్ నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహ ణాధికారి బి. లక్ష్మీ ప్రసన్న , అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ , సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది రమేష్ ,వీరన్న, విశాల్, కృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న టిఎంజెయు వార్షికోత్సవాలు జయప్రదం చేయండి

## టిఎంజెయు మండల బాద్యులు గండమాల రోషయ్య



**డోర్నకల్ /కురవి, జూన్ 24,జనం సాక్షి న్యూస్:**మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 30న తెలంగాణ మాల జర్నలిస్ట్ ల యూనియన్ జిల్లా అధ్యక్షులు చందా శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహదేవ్, గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొదటి వార్షికోత్సవాలకు జిల్లా మాల జర్నలిస్ట్ లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ మాల జర్నలిస్ట్ ల యూనియన్ మండల బాద్యులు గండమాల రోషయ్య సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ వార్షికోత్సవ ఉత్సవాలకు జిల్లా మాల జర్నలిస్ట్ లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అయన కోరారు. ఈ కార్యక్రమానికి వివిధ జిల్లాల నుండి మాల జర్నలిస్ట్ లు ముఖ్యఅతిధిగా పాల్గొంటారని తెలిపారు.